RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 386 | 28 గురువారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## డ్రైవర్‌పై వేటు వెనక్కి..

### విధుల్లో కొనసాగించాలని మంత్రి పొన్నం ఆదేశం



కాంగ్రెస్ నేతల నిరసనపై విమర్శలు చేశాడన్న ఆరోపణలతో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్‌ను తొలగించడంపై చెలరేగిన వివాదానికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెరదించారు. డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యను వెనక్కి తీసుకోవాలని, అతడిని విధుల్లో కొనసాగించాలని యాజమాన్యానికి సూచించినట్లు ఆయన మంగళవారం తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "డ్రైవర్ అశోక్ ఆర్టీసీ ఉద్యోగి కాదు, కేవలం అద్దె బస్సు డ్రైవర్ మాత్రమే. అయినప్పటికీ, అతను రైతుల పక్షాన మాట్లాడాడు. దానిని మేము స్వాగతిస్తున్నాం. అందుకే అతడిని ఉద్యోగం నుంచి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించాం" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటోందని, ఈ విషయాన్ని విపక్షాలు రాజకీయం చేయవద్దని హితవు పలికారు.

అసలేం జరిగిందంటే..

సోమవారం జగిత్యాల నుంచి ధర్మపురికి బస్సు నడుపుతున్న సమయంలో, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేపట్టిన ధర్నాపై డ్రైవర్ అశోక్ స్పందించారు. నిరసనల కన్నా రైతుల నుంచి మొక్కజొన్న, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ వ్యాఖ్యలపై స్థానిక కాంగ్రెస్ నేత ఒకరు ఫిర్యాదు చేయడంతో, డ్రైవర్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని బస్సు యజమానికి జగిత్యాల డిపో మేనేజర్ లేఖ రాశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కవిత తీవ్రంగా స్పందించారు. ప్రశ్నించిన వారి ఉద్యోగాలు తీసేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి.. ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసి అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

## మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. చర్చల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులకు సమయం ఇవ్వాలని, సమావేశానికి తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిందని గుర్తు చేశారు. కానీ దీంతో ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితేనే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లు వస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొన్నారు.

కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి భేటీ

కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా భేటీ అయ్యారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్ వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై వారు చర్చించారు. తెలంగాణ విజ్ఞప్తులపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్రం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

## త్రిభాషా సూత్రం..

### కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు



ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

## పంచ్ ప్రభాకర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి

### : టీజీ వెంకటేశ్



ప్రవాసాంధ్రుడు, వైసీపీ మద్దతుదారుడు అయిన పంచ్ ప్రభాకర్ ఆర్యవైశ్య కమ్యూనిటీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్యవైశ్య మహాసభ చైర్మన్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ కర్నూలులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పంచ్ ప్రభాకర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభాకర్‌పై క్రిమినల్ కేసులు పెడతామని, అతడిని కటకటాల్లోకి నెట్టేవరకు ఆర్యవైశ్య సమాజం నిద్రపోదని ఆయన హెచ్చరించారు. పంచ్ ప్రభాకర్ చేసిన అసత్య ఆరోపణలను నిరసిస్తూ రాబోయే రోజుల్లో జిల్లాల వారీగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని టీజీ వెంకటేశ్ స్పష్టం చేశారు. "రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకోవడం సహజమే. కానీ, ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ ఆర్యవైశ్య కమ్యూనిటీపై ఇలాంటి తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సరైంది కాదు" అని ఆయన మండిపడ్డారు. తన వ్యాఖ్యలను పంచ్ ప్రభాకర్ వక్రీకరించారని టీజీ వెంకటేశ్ ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. గతంలో రాయలసీమలో మీసాలు తిప్పుకుని తిరిగిన కొందరు నాయకులే, ఆ తర్వాత మీసాలు దించుకొని తన దగ్గరకు వచ్చారని మాత్రమే తాను అన్నానని గుర్తుచేశారు. అయితే, తాను అన్న మాటలను రెడ్డి సామాజికవర్గానికి ఆపాదిస్తూ పంచ్ ప్రభాకర్ మాట్లాడటం ఆయన మూర్ఖత్వానికి పరాకాష్ఠ అని కొట్టిపారేశారు. రెండు కమ్యూనిటీల మధ్య గొడవలు పెట్టేందుకే ఇలాంటి కుట్రపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిజంగా ప్రభాకర్ అనే వ్యక్తికి అంత ధైర్యం ఉంటే, విదేశాల్లో దాక్కోవడం మానేసి ఇండియాకు రావాలి. ఆయన ఇక్కడికి వస్తే ఆర్యవైశ్యులే ఆయన్ను తన్నుకుంటూ తీసుకుపోతారు" అని టీజీ వెంకటేశ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. చట్టపరంగా ఆయనపై కఠిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు



దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు. అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## ఇక నుంచి నేరుగా పింఛన్ లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో...!



పెన్షన్ల పంపిణీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి నేరుగా పింఛన్ సొమ్మును లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి ఆసరా పథకం ద్వారా లబ్దిదారులకు ఇస్తున్న పింఛన్ నగదును అకౌంట్లో జమ చేయాలని సూచించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా పింఛన్లు అందిస్తుండగా. ఈ విధానంలో మార్పులు చేశారు. ఇక నుంచి నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అర్హులకు మాత్రమే పింఛన్లు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డ్, సామాజిక, ఆర్థిక సర్వే నివేదికల ఆధారంగా పింఛన్లను క్రమబద్దికరించాలని సూచించారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

### – కేటీఆర్




రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న వంటి పంటలు దెబ్బతినడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వడ్లు కొట్టుకుపోతున్నాయని, రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్లే రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# మహేశ్వరం మండల సర్పంచ్ సభ్యుల ప్రత్యేక సమావేశం

హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని 18 గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచులు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ గారిని ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన సర్పంచులందరూ ముక్తకంఠంతో మునగపాటి నవీన్ అభ్యర్థిత్వాన్ని ఆమోదించడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ బండారి లింగంముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆద్యాంతం



ఉల్లాసపరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ తో పాటు అమీర్పేట్ సర్పంచ్ పోతుల మల్లమ్మ నాగారం సర్పంచ్, బండారి లింగంముదిరాజ్,గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య ఆకన్పల్లి సర్పంచ్ కాట్రవ జ్యోతి కుమార్ దిలావర్ గూడా సర్పంచ్, సభావాత్ శత్రు నాయక్ మంజుల అభిబుల్లా సర్పంచ్ జగదీష్ కుమార్ కల్వకోల్ సర్పంచ్ ఉండాలి లక్ష్మమ్మ కేసి తండా సర్పంచ్ సుజాత మోతిలాల్ నాయక్ మాణిక్యమ్మ కూడా సర్పంచ్ జిన్నేపల్లి పద్మకృష్ణ నాగిరెడ్డిపల్లి సర్పంచ్ కాట్రావత్ భామిని దేవుల నాయక్ పోరండ్ల సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య సిరిగిరి పురం సర్పంచ్ కృష్ణవేణి శ్రీనివాస్ ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ దుబ్బచెర్ల సర్పంచ్ ఏరువా లిల్లీ మేరీ సిల్వారెడ్డి హాజరైనారు ఈ కార్యక్రమంలో ౹ఋఎం చైర్మన్ పాండు యాదవ్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంబోతు రాజు నాయక్ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ పోతర్ల అంబయ్య యాదవ్ పి సుధాకర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు శ్రీ థామస్ రెడ్డి మహేశ్వరం ఉపసర్పంచ్ జోరల రమేష్ మహేశ్వరం దీ=ూ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్బంగారం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మునగపాటి నవీన్ గారిని సన్మానించడం జరిగింది

# రూపాయి పతనంతో విదేశీ విద్యార్థుల బతుకు భారం కప్పాటి పాండురంగా రెడ్డి

## ఒక పూట భోజనం.. కిలోమీటర్ల నడక.. విదేశాలలో భారతీయ విద్యార్థుల దీనావస్థ పట్ల పాండురంగా రెడ్డి ఆవేదన.

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి విలువ నానాటికీ క్షీణించడం కేవలం చమురు దిగుమతులు, స్టాక్ మార్కెట్లు, దేశ వాణిజ్య లోటుకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, ఇదివిదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెడుతోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ గడ్డపై చదువుకుని, కుటుంబాలకు అండగా నిలవాలని ఎన్నో ఆశలతో వెళ్లిన సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి నేడు చదువు కంటే.. 'రోజు ఎలా గడవాలి? మనుగడ ఎలా సాగించాలి?' అనే దైన్య స్థితికి చేరుకోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, రూపాయి బలహీనపడటంతో విదేశాల్లో జీవన వ్యయం (కాస్ట్ అఫ్ లివింగ్ ) భరించలేనంతగా పెరిగిపోయిందన్నారు. భారతదేశం నుండి తల్లిదండ్రులు పంపే డబ్బు అక్కడి కనీస అవసరాలకు కూడా ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత సంపన్న కుటుంబాల పిల్లలు మినహా, మిగిలిన సాధారణ విద్యార్థులంతా రోజువారీ బడ్జెట్ కోసం తీవ్రంగా పోరాడాల్సి వస్తోందని ఆయన వివరించారు.

విద్యార్థుల దీన స్థితిని వివరిస్తూ ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు:

ఒక పూట భోజనంతోనే సరి: ఖర్చులు తగ్గించుకోవడానికి విద్యార్థులు రోజుకు ఒక పూట మాత్రమే తింటూ, కొన్నిసార్లు అసలు భోజనాన్ని కూడా మానేస్తూ లంకణాలు ఉంటున్నారు. బస్సు, సబ్‌వే ఛార్జీలు కూడా భరించలేని స్థితిలో, నిత్యం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణిస్తూ విద్యార్థులు శారీరకంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. కేవలం మనుగడ కోసం అధికారిక పార్ట్-టైమ్ షిఫ్ట్‌లతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్‌లు తుడవడం వంటి ఎంతో కష్టతరమైన పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆకలితో అలమటిస్తూ, కేవలం బతుకుదెరువు కోసమే నిరంతరం పోరాడుతున్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడం సాధ్యం కాదన్నారు. ఈ మానసిక, శారీరక ఒత్తిడి వారి ఆరోగ్యాన్ని క్షీణింపజేయడమే కాకుండా.. వారి విద్యా నైపుణ్యాలను, గ్రేడ్‌లను కూడా దారుణంగా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ గర్వకారణంగా ఎదగాల్సిన యువత, విదేశాల్లో కనీస అవసరాల కోసం అల్లాడిపోవడం



దేశానికే నష్టమని హెచ్చరించారు.

డాలర్‌తో రూపాయి పతనాన్ని కేవలం ఆర్థిక గణాంకాల కోణంలోనే చూడకుండా, దీని వెనుక ఉన్న మానవీయ కోణాన్ని, విద్యార్థుల దీన పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా రంగ నిపుణులు తక్షణమే స్పందించి ఈ సంక్షోభంపై దృష్టి సారించాలని, విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు లేదా ప్రత్యేక స్కాలర్‌షిప్ మార్గాలను పరిశీలించి ఆదుకోవాలని కప్పాటి పాండురంగా రెడ్డి ఈ ప్రకటన ద్వారా ప్రభుత్వాలను కోరారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ,పూర్వ ఛైర్మన్ టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# మహానాడుని విజయవంతం చెయ్యాలి...

## మాజీ ఎమ్మెల్సీ,అరుకు పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్







తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలు ప్రకారం మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావును అరకు నియోజకవర్గ పరిశీలికలుగా నియమించారు. మంగళవారం అరుకు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయములో నియోజకవర్గ ఇన్చార్జ్ దన్నుదోర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈనెల 27 28 తేదీల్లో హైబ్రిడ్ పద్ధతిలో డిజిటల్ విధానశీ లో జరగబోతున్న మహానాడు కార్యక్రమాన్ని అరుకు పరిధిలో ఉన్న ఆరు మండలాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు పార్టీ నిర్ణయించిన కార్యక్రమాన్ని 27,28 తేదీల్లో కస్టర్లు పర్యవేక్షణలో జరుగుచున్న ఏర్పాట్లను మండల పార్టీ అధ్యక్షులను కస్టర్ ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు.

కస్టర్ పరిధిలో ఉన్న బూత్ కన్వీనర్లను కమిటీ సభ్యులను విధిగా పసుపు చొక్కా ధరించి ఐడెంటి కార్డుతో సమావేశానికి ఉదయం 9 గంటలకే హాజరు కావలసిందిగా,

మై టిడిపి యాప్ ద్వారా మీ హాజరు నమోద చేసుకోవాలని, ఆ విధంగా నమోదు చేసుకున్నట్లు అయితేనే మీరు మహానాడులో పాల్గొన్నట్లుగా రాష్ట్ర అధిష్టానం గుర్తిస్తుందని సభ్యులకు నాగ జగదీష్ తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి దన్నుదొర మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు పసుపు పండగ లో విధిగా పాల్గొవాలని, అరకు నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉన్నదని అందరికీ తెలిసే విధంగా క్రియాశీలక సభ్యులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని దన్నుదొర అన్నారు.ఈ కార్యక్రమంలో మంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షులు కీల్లో సన్యాసమ్మ పెదబయలు మండల పార్టీ అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య ,హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, అరకు వేలి మండల పార్టీ అధ్యాక్షులు లోక్కోయి మహాదేవ్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు సోవేరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు

## = బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం దేవేందర్ నాయక్



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలుడికి పెళ్లి చేయటం చట్ట విరుద్ధం అన్నారు బాల్యవివాహం జరిపించిన లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు లక్ష రూపాయల వరకు చేరినామా ఉంటుందని పేర్కొన్నారు.. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్ లకి 1098 100 112 181 ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# ఫ్యూచర్ సిటీపై హరీష్ రావు చేసిన కామెంట్ వెనక్కి తీసుకోకపోతే హరీష్ రావు ఇంటిని ముట్టడిస్తాం నేనావత్ రాజు నాయక్

### ఫ్యూచర్ సిటీపై స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించకపోవడం హాస్యస్పదం

### ఖబర్దార్ హరీష్ రావు అంటూ చిత్రపటానికి నిప్పంటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో... హరీష్ రావు ఫ్యూచర్ సిటీ పైన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ ప్రాంతం పైనా కనీస అవగాహన లేకుండా హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు హైదరాబాద్ ప్రాంతానికి అతి దగ్గరలో ఉన్నటువంటి ఈ యొక్క ఫ్యూచర్ సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు తరాలకు ఒక మంచి వాతావరణాన్ని కల్పిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు ఈ యొక్క అభివృద్ధిని చూసి ఓర్వాజాలక అవాకులు చవాకులు పలుకుతున్నారన్నారు దానికి స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను మరియు ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తుంటే ఇలాంటి మాటలు మాట్లాడి అభివృద్ధికి వెన్నుపోటు పొడుస్తున్నారు నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలకి మహేశ్వరం నియోజకవర్గం ప్రాంతం అభివృద్ధి అవసరం లేదా ప్రపంచంలోనే ఒక మంచి ఫ్యూచర్స్ సిటీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుంటే దీనిని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించి భవిష్యత్తులో మంచి తరాలకు మనం ఇచ్చే ఇదొక మంచి బహుమతి అని తెలియజేశారు అనంతరం మండల కేంద్రంలో.. ఖబర్దార్ హరీష్ రావు అంటూ చిత్రపటానికి.. నిప్పంటించడం జరిగింది ఏవైతే ఫ్యూచర్ సిటీపై చేసిన వాక్యాలు వెంటనే వెనకకి తీసుకోకపోతే అతి త్వరలోనే మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా హరీష్ రావు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది మహేశ్వరం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బాల్య వివాహాలు వద్దు పడమటి తండా గ్రామంలో అవగాహన సదస్సు = సర్పంచ్ వినోద్ రాథోడ్

### 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండిన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు = సర్పంచ్ వినోద్ రాథోడ్





( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ...బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అలాగే 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు మరియు 21 ఏళ్లు నిండిన తర్వాత అబ్బాయిలకు వివాహాలు చేయాలని వినోద్ రాథోడ్ ఈ సందర్భంగా తెలియజేశారు లేనియెడల బాల్యవివాహాలు చేసినట్లయితే లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు రెండు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు 1098 100 112 181 నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కాట్రావత్ వినోద్ రాథోడ్, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను, సేవ్య, రాజేష్, బుజ్జి, జ్యోతి, గ్రామ సెక్రటరీ దివాకర్ మరియు గ్రామ మహిళా తల్లులు అందరు పాల్గొన్నారు

RNI No Tel/2012/4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
28 గురువారం మే 2026

# మహేశ్వరంలో హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ





ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## గ్రామ ప్రజలందరినీ చల్లంగా కాపాడు తల్లీ = సర్పంచ్ దేశపాగ నరసింహ నందుపల్లి గ్రామంలో ఘనంగా బోనాలు



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి లంద బోనాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఎల్లమ్మ తల్లి లందను ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన నేపథ్యంలో అమ్మవారికి అభిషేకం హారతి కుంకుమార్చన మంత్రపుష్ప పుష్పాలంకరణ పూజలు సర్పంచ్ దేశపాగ నరసింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మక్కులు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశపాగ నరసింహ, ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఫ్యూచర్ సిటీని అడ్డుకోవాలన్నా ఆపాలన్న బిఆర్ఎస్ తరం కాదు సామిడి గోపాల్ రెడ్డి



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 27:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని వాతావర్ణన్ని బుగర్భజాలాలని స్థానికంగా నివసించే వారి ఆరోగ్యన్ని పాడుచేయాలన్న సకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం లో పర్మసిటిని తీసుకొచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక సకాలంలో స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనముల రేవంత్ రెడ్డీ మరియు ( కేఎల్ఆర్ )కిచన్న గారి లక్ష్మీరెడ్డి ఫ్యూచర్ సిటీ తోపాటు గ్రీన్ పర్మ తీసుకురావడం హర్షనీయం ఫ్యూచర్ సిటీ ఏర్పడితే బిఆర్ఎస్ కు ఫ్యూచర్ లేకుండా అవుతది అన్న ఆలోచనతో తన్నీరు హరీష్ రావు ఫ్యూచర్ సిటీ కి వ్యతిరేకంగా మాట్లాడారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడిగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తన్నీరు హరీష్ రావు దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జెరిగింది ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ చరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ జి రవీందర్ రెడ్డి ధరవాత్ స్వామినాయక్, నక్క బాలకృష్ణ, దేవరపల్లి యాదిరెడ్డి గట్టు వీరన్న ,వరి కుప్పల శివ, సార్ల రవి, గండి వేముల కృష్ణ వొళ్ళేబు వెంకటేష్ తిర్మల్ రెడ్డి జెగన్ పుల్లయ్య, శ్రీనివాస్,రమేష్, తిమ్మప్ప,ఆంజనేయులు,స్వామి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు తవ్వారు.. ప్యాచ్ వర్క్ మరిచారు..!



నల్లకుంట, మే 27: ఫీవర్ ఆసుపత్రి చౌరస్తాలో ప్రధాన రహదారిని తవ్వి మరమ్మతులు చేసిన అధికారులు, తిరిగి ప్యాచ్ వర్క్ చేయడం మరిచారు. దీంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు స్కిడ్ అయి కిందపడుతున్నారని సామాజిక కార్యకర్త బంటు సురేందర్ తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమంగా తరలించిన పశువులను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

## రాష్ట్ర డీజీపీని కలిసి విజ్ఞప్తి చేసిన గోశాల ఫెడరేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, మే 27: బక్రీద్ పండుగ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలోకి అక్రమంగా తరలించిన పశువులను తక్షణమే స్వాధీనంచేసుకుని వాటిని గోశాలలకు తరలించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ ఐపిఎస్, మహేష్ భగవత్ ఐపిఎస్ లను మహేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పశువులను అక్రమంగా తరలించిన వారితో పాటు పశువులను నిల్వచేసిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చెక్ పోస్టుల్లో వాహనాలను వదిలిపెట్టిన పోలీసు అధికారులపై శాఖపరమైన దర్యాప్తు చేపట్టాలని అన్నారు. పోలీసు, జీహెచ్ఎంసీ, గోశాలల ప్రతినిధులతో కూడిన సంయుక్త టాస్కోఫోర్స్ రాత్రిపూట దాడులు నిర్వహించాలని సూచించారు. విచారణ చేయకుండా వదిలేస్తే హైకోర్టు ధిక్కరణ వాజ్యం దాఖలు చేస్తామని ఆయన హెచ్చరించారు. పశువులను అక్రమంగా తరలించిన 26 వాహనాలకు సంబంధించిన చర్యల నివేదికను 24 గంటల్లోపు అందించాలని కోరారు. కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ట్రస్ట్ ధర్మకర్త రిద్దీష్ జాగీర్దార్, ప్రాణిమిత్ర సంఘ్




అధ్యక్షుడు జస్రాజ్ శ్రీశ్రీమాల్, కరుణ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ దేష్ లెహ్రా తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ, ఆర్పిఐ(ఏ) కూటమి పొత్తుపై చర్చలు

హైదరాబాద్, మే 27: కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) భాగస్వామ్య పక్షాలు తెలంగాణలో కలిసి నడవడానికి ఒక బలమైన పునాది పడిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర రావు గౌడ్, టి.రాజ్ కుమార్ లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఆర్పిఐ (ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును కలిసి చర్చించారు. అనంతరం వారు వినతి పత్రాన్ని రాంచంద్రరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పేరం శివనాగేశ్వర రావు గౌడ్ మాట్లాడుతూ... వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇరు పార్టీలు కలిసి పనిచేయడానికి పొత్తుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పొత్తు అంశాన్ని తెలంగాణ బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం



తీసుకుంటామని రాంచందర్ రావు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

### – సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు డిమాండ్

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సామూహిక వినతిపత్రం సమర్పించబడింది. ఎన్టీఆర్ ఆసుపత్రి ముందు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ సమస్యలపై నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల వార్షిక ఇంక్రిమెంట్లు ఒప్పందాల్లో ఉన్నప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా జీతాలు పెరగకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన లభించలేదని పేర్కొన్నారు.

అలాగే, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మానవ వనరుల విధాన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం, గత రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న బదిలీలను పరిష్కరించకపోవడం పట్ల



అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉద్యోగులు ప్రధానంగా హెచ్ఆర్ విధాన అమలుకు ప్రత్యేక సెల్ను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అదనంగా పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, సర్వీస్ వెయిటేజ్ కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ , ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్ , కంజంటెంట్ ఉద్యోగుల సమస్యలను తక్షణ




పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు పెంటయ్య, వి ఎన్ సూరి ఆ, ముసలి నాయుడు, స్టాఫ్ నర్స్ యూనియన్ నాయకులు తులసి, వరలక్ష్మి, పి సూర్యలక్ష్మి, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం సూపరింటెంట్ కు వినతి పత్రం సమర్పించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు



రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని తేల్చిచెప్పారు. సిబ్బంది జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని ఆదేశించారు.

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేసి, పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించడానికి దోహదపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను ఏరివేయడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక-ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) డేటాను ఉపయోగించి పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు



దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిశారు. తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానితో 20 నిమిషాల పాటు సమావేశమైన ముఖ్యమంత్రి, తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు. నెదర్లాండ్స్ నుంచి ఇటీవల పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు.మేకెదాటు ప్రాజెక్టుకు కర్ణాటకకు అనుమతి ఇవ్వవద్దని ప్రధానిని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడులోని దిగువ ప్రాంతాల్లో నీటిలభ్యతపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు.విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వందేమాతరం గీతాన్ని మొదట పూర్తిస్థాయిలో ఆలపించారు. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, తమిళ గీతాన్ని ఆలపించారు. ఈ నేపథ్యంలో విజయ్ తొలుత రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏకపక్షంగా ఏ ప్రాజెక్టు నిర్మించినా అది కావేరీ జల ట్రైబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధాని మోదీ దృష్టికి సీఎం విజయ్ తీసుకువచ్చారు. అలాంటి మేకెదాటు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించకూడదని కోరారు. ఈ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని కోరారు.

## ఆస్పత్రిలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు..

# అనారోగ్య సమస్య ఏంటి..?

ఒకపక్క ఇరాన్‌తో యుద్ధం, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న ఈ తరుణంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆస్పత్రిలో చేరడం సంచలనం కలిగిస్తోంది. ఆయనకు ఏమైంది అంటూ అటు ఇజ్రాయెల్ ప్రజలతోపాటు ఇతర దేశాలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ అంశంపై ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పందించింది. ఆయనకు తీవ్ర అనారోగ్య సమస్య ఏమీ లేదని వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన జెరూసలెంలోని హదస్సా ఈన్ కెరెమ్ మెడికల్ సెంటర్‌లో చికిత్స కోసం వెళ్లారు. అయితే, కేవలం దంతాలకు సంబంధించిన సమస్యతోనే ఆయన బాధపడుతున్నారని, దానికి చికిత్స కోసమే ఆస్పత్రికి వెళ్లారని ప్రధాని కార్యాలయం తెలిపింది. కానీ, అది ఎలాంటి దంతాల సమస్య అని మాత్రం వెల్లడించలేదు. ప్రస్తుతం నెతన్యాహు ఇంకా వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు వయసు 76 ఏళ్లు. అందువల్ల ఆయనకు వయసు సంబంధిత సమస్యలు ఏమైనా వచ్చాయా అని



అభిమానులు ఆరా తీస్తున్నారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంపై ఇజ్రాయెల్‌లో ప్రచారం జరుగుతోంది. ఆయన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని అక్కడి మీడియా ప్రచారం. గత నెలలో ఈ అంశంపై ఆయన ఒక ప్రకటన చేశారు. ఇదే ఆస్పత్రిలో ప్రొస్టేట్ కణితికి సంబంధించి రేడియేషన్ చికిత్స తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ చికిత్స విజయవంతమైందన్నారు. కావాలనే తన దేశ ప్రజలకు తెలియకుండా ఈ విషయాన్ని దాచిపెట్టానన్నారు. ఈ సమాచారాన్ని అడ్డం పెట్టుకుని ఇరాన్ తప్పుడు ప్రచారానికి పూనుకుంటుందనే ఉద్దేశంతోనే తన అనారోగ్యాన్ని వెల్లడించలేదన్నారు. ఇరాన్ యుద్ధం సమయంలో దీన్ని వెల్లడించడం సరికాదని భావించినట్లు చెప్పారు. అయితే, తనకు కచ్చితంగా ఏమైంది అనే విషయాన్ని, చికిత్స పూర్తైందా లేదా అనే విషయాల్ని మాత్రం నెతన్యాహు వెల్లడించలేదు.

ఆయనకు క్యాన్సర్ సోకిందని, దీనికి చికిత్స తీసుకుంటున్నారని అప్పట్లో ఒక ప్రకటన వెలువడింది. 2023లో ఆయన చికిత్స కోసం షెబా మెడికల్ సెంటర్‌కు వెళ్లినప్పటి నుంచి నెతన్యాహు అనారోగ్యంపై ఇలా రకరకాల ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు.. మిడిల్ ఈస్ట్ సంక్షోభానికి సంబంధించి లెబనాన్‌పై ఇజ్రాయెల్ తాజాగా దాడులకు దిగింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.

# టీఎంసీ ఆఫీసు దగ్గర భూమిలో నోట్ల కట్టలు.. బెంగాల్‌లో సంచలనం!



పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన ఓ కార్యాలయం సమీపంలో భారీగా నగదు బయటపడటం సంచలనం సృష్టిస్తోంది. బదురియా ప్రాంతంలో భూమిలో పాతిపెట్టిన నాలుగు పెద్ద సంచులను పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సంచుల్లో రూ.500 నోట్ల కట్టలు ఉన్నట్లు గుర్తించారు. దీని విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలు జరపగా ఈ నగదు బయటపడింది. బదురియా మున్సిపాలిటీ ఛైర్మన్, టీఎంసీ సీనియర్ నేత అయిన దీపాంకర్ భట్టాచార్య అరెస్టు నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సహాయక సామగ్రిని పక్కదారి పట్టించారని, అక్రమాస్తులు కలిగి ఉన్నారని ఆయనపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. విపత్తు బాధితుల కోసం ఉద్దేశించిన వేలాది టార్పాలిన్లను దాచిపెట్టారనే ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగా గతంలో జరిపిన దాడుల్లో దాదాపు రూ.80 లక్షల నగదు, సహాయక సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాత్రిపూట భారీ లోడుతో వాహనాలు రావడం, పత్రాలు తగలబెట్టడం వంటి అనుమానాస్పద కార్యకలాపాలపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఈ మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదును లెక్కిస్తున్నామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## 300 మంది అనుమానిత ఉగ్రవాదులను హతమార్చాం: నైజీరియా మిలిటరీ

నైజీరియాలో దళాలు ఉగ్రవాదులను ఊచకోత కోశాయి. మే నెలలో ఇప్పటి వరకు 317 మంది అనుమానిత ఉగ్రవాదులను హతమార్చినట్లు నైజీరియా మిలిటరీ పేర్కొన్నది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో సుమారు 314 మందిని అరెస్టు చేసినట్లు కూడా మిలిటరీ వెల్లడించింది. నెలవారీ మీడియా సమావేశంలో మిలిటరీ ప్రతినిధి మైఖేల్ ఓంజా మాట్లాడుతూ.. తమ ఆపరేషన్ ద్వారా అపహరణకు గురైన సుమాఉ 221 మంది బాధితులను రక్షించినట్లు చెప్పారు. మరో 18 మంది అనుమానిత ఉగ్రవాదులు సరెండర్ అయినట్లు పేర్కొన్నారు. త్రివిధ దళాలకు చెందిన బృందాలు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఓంజా తెలిపారు. ఉగ్రవాదుల నుంచి 93 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా నిర్వహిస్తున్న మూడు ఆయిల్ రిఫైనరీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. వేల వేల లీటర్ల పెట్రోల్ ఉత్పత్తులను సీజ్ చేశారు.



పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజీరియాలో ఉగ్రవాదం, దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయినట్లు అధికారులు చెప్పారు.

# శివుడి నివాసంలో ప్రాణాలు వదిలారు.. అక్కడే వదిలేస్తాం : హైదరాబాద్ పర్వతారోహకుడి కుటుంబసభ్యులు



శివుడి నివాసమైన హిమాలయ పర్వతాలలో అరుణ్ కుమార్ ప్రాణాలు వదిలారు కాబట్టి ఆయన మృతదేహాన్ని అక్కడే వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతవారం పర్వతారోహణ ముగించుకుని దిగివస్తుండగా హైదరాబాద్‌కు చెందిన పర్వతారోహకుడు అరుణ్ కుమార్ తివారీ ఎవరెస్టుపై మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడి బావమరిది సుధీర్ ఉపాధ్యాయ మాట్లాడుతూ, మృతదేహాన్ని పర్వతంపైనే వదిలి వేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని నగరానికి తీసుకువచ్చేందుకు చేపట్టే ప్రక్రియలు ముగిసేసరికి మృతదేహం చాలా వరకు దెబ్బతింటుందని, మంచులో నుంచి దానిని తీసే ప్రక్రియ కూడా చాలా ఖర్చుతో కూడుకున్నదని అన్నారు. దీనికి బదులు శివుడి నివాసంలోనే వదిలేయాలని కఠిన నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎవరెస్ట్ యాత్రను నిర్వహించిన పయనీర్ అడ్వెంచర్స్ డైరెక్టర్ నివేశ్ కర్కి మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా తివారి ఎవరెస్టును అధిరోహించడానికి ప్రయత్నించారని, కానీ ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో 7,200 మీటర్ల ఎత్తు నుంచి వెనక్కి వచ్చారని తెలిపారు. కానీ గతవారం ఎవరెస్టును విజయవంతంగా అధిరోహించి కిందకు దిగుతుండగా అస్వస్థతకు గురై శిఖరానికి కొంచెం దిగువన ఉన్న హిల్లరీ స్టెప్ సమీపంలో కన్నుమూసినట్లు తెలిపారు.

## బెంగళూరులో ఎబోలా కలకలం.. ఉగాండా మహిళలో వ్యాధి లక్షణాలు..!

ఆఫ్రికా దేశాల లో వేగంగా వ్యాపిస్తున్న ఎబోలా వైరస్ పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఎబోలా కలకలం రేగింది. ఉగాండా కు చెందిన మహిళలో ఎబోలా వ్యాధి లక్షణాలు కనిపించాయి. దాంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 28 ఏళ్ల ఉగాండా మహిళ ఈ నెల 23న కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు.

అయితే ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సదరు ఉగాండా మహిళకు కూడా స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. దాంతో ఆ మహిళలో ఎబోలా వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. వెంటనే ముందుజాగ్రత్త చర్యగా ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి పరీక్షల కోసం పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు.

మరో రెండు రోజుల్లో ఆ శాంపిల్స్ ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన



లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా..? అనే విషయంపై ముందుగానే స్పష్టత ఇవ్వలేమని చెప్పారు.



నల్గొండ జిల్లా : మిర్యాలగూడ స్థానిక శుభోదయ ఫంక్షన్ హాల్ నందు ఆత్మీయ అన్నయ్య , మా అందరి అజాతశత్రువు నకిరేకంటి శ్రీకాంత్ అన్న అత్త-మామ పెద్దలు , పూజ్యులు , విశ్రాంత ~జ కండక్టర్ గౌరవ శ్రీ & శ్రీమతి పుట్టల రోశయ్య -కళమ్మ గార్ల 50వ పెళ్లి రోజు కార్యక్రమానికి హాజరై ఫోటో గిఫ్ట్ ను బహుకరించిన చిప్పలపల్లి యాదగిరి మరియు ప్రజాయుద్ధ నౌక చీఫ్ ఎడిటర్ రోడ్డ నాగరాజు , బాల్గురి సాగర్ , చిప్పలపల్లి సురేష్ , చిప్పలపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## వెదుళ్ళ నరవ గ్రామంలో సర్వే నంబర్ 33 లో కొండ పోరంబోకు ఆక్రమణలు తొలగింపు.





తహశిల్దార్ డి అరుణ్ చంద్ర ఆదేశాల మేరకు ఆర్ ఐ వీరయ్య అక్రమ కట్టడాలను పరిశీలించి జెసిబి తో అక్రమ నిర్మా ణాలను తొలగించారు. సబ్బవరం మండలం వెదుళ్ళ నరవ గ్రామంలో సర్వే నంబర్ 33 కొండ పోరంబోకు స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాల్లోని కాలమ్స్ ను సబ్బవరం తహశిల్దార్ డి అరుణ్ చంద్ర ఆదేశాల మేరకు ఆర్ ఐ వీరయ్య వెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న కాలమ్స్ ను జెసిబి తో తొలగించారు.ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్ ఐ వీరయ్య తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి రంగులు వేయించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు





తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి జయంతిని పురస్కరించు కొని స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహ పరిసరాలు నూతన శోభను సంతరించుకున్నాయి. కూటమి అధినాయకుల దిశా నిర్దేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ల సూచనలతో అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ సంకల్పానికి శ్రీకారం చుట్టారు. మహానాయకుడిపై ఉన్న గౌరవాభి మానాలతో, ఎవరిపైనా ఆర్థిక భారం పడకుండా కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో ఈ పనులు చేయించడం పట్ల స్థానిక ప్రజలు, తెలుగు తమ్ముళ్లు మరియు జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వినూత్న సుందరీకరణ.. అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ళ ఇందు రామచంద్ర రావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, డాక్టర్ డి.డి. నాయుడు, ఉల్లింగల రమేష్ తో పాటు ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ బి రవికుమార్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు ల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా పంచాయితీలకు ట్రైకిళ్ళు పంపిణీ





సబ్బవరం మండలంలో జి ఎస్ కన్వెన్షన్ లో హైబ్రిడ్ మహానాడు ఎ పి ఆయిల్ సీడ్స్ పెడరేషన్ ఛైర్మెన్, పెందుర్తి నియోజక వర్గ టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో హైబ్రిడ్ మహానాడు అత్తహాసంగా ప్రారంభమైంది. ఈ మహానాడు కార్యక్రమాన్ని పెందుర్తి టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ప్రారం భించారు.అంతకుముందు పార్టీ జెండా ఆవిష్కరించి స్వర్గీయ ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలలో మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో టిడిపి నేతలు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో మండలదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు, టి డి పి సీనియర్ నాయకులు భరణికాన సాయినాద రావు, ఎ పి శాప్ డైరెక్టర్ పి బి వి ఎస్ ఎన్ రాజు,పి ఏ సి ఎస్ ఛైర్మెన్ గండి దేముడు బాబు, డైరెక్టర్ పల్ల తాతారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె కృష్ణం రాజు, మాజీ ఆర్ ఈ సి ఎస్ ఛైర్మెన్ కొటాన అప్పారావు,టిడిపి నాయకులు దొడ్డి ప్రకాశరావు,కరణం రామునాయుడు,రొంగలి దేముడు,కర్రి బంగారు నాయుడు,పొట్ల కృష్ణ, పి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 81 వ వార్డులో ఘనంగా మహానాడు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు పిలుపుమేరకు అనకాపల్లి 81 వ డివిజన్ కస్టర్ ఇంచార్జ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైన హైబ్రిడ్ పద్ధతిలో సన్ కష్టల్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి తెలుగు తమ్ముళ్లు పసుపు రంగు చొక్కా వైట్ ప్యాంటు ధరించి మెడలో పార్టీ ఐడెంటి కార్డు వేసుకొని వచ్చి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగంతో ప్రారంభమైన కార్యక్రమానికి ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించి అన్న ఎన్టీఆర్ కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పిలుపుమేరకు ఇక్కడికి విచ్చేసిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేసుకుంటూ 27,28 తేదీలలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అలాగే ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా అన్ని వార్డుల్లో అన్నగారికి నివాళు లర్పించి 28వ తేదీ జరుగు కార్యక్రమానికి యధావిధిగా హాజరుకావాలని గోవింద కోరారు. జిల్లా అధ్యక్షులు బత్తుల తాతీయ్యబాబు మాట్లాడుతూ పొదుపుచర్యలో భాగంగా హైబ్రిడ్ విధానంలో తెలుగుదేశం మహానాడు మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో అధిష్టానం చెప్పిన విధంగా ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తున్నందుకు వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తాతయ్య బాబు తెలియజేశారు. పార్టీ పరిశీలకలు గా విచ్చేసిన శ్రీమతి సర్వసిద్ధి అనంతలక్ష్మి మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ పరిధిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలు చక్కగా ఏర్పాటు చేశారని కార్యకర్తలు క్రమశిక్షణతో పాల్గొన్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు కొణతాల వెంకటరావు బొలిశెట్టి శ్రీనివాసరావు కాంద్రేగుల సత్యనారాయణ కాంద్రేగుల చిన్న మల్ల నరసింగరావు మల్ల రాజు కొణతాల నూక నాయుడు ధనాల విష్ణుచౌదరి పొలిమేర నాయుడు పీలా శ్రీను చంద్రశేఖర్ వేదుల సూర్యప్రభ బొడ్డేడ శంకర్రావు మల్ల గణేష్ మారిశెట్టి శంకర్రావు బుద్ధ కాశి తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలోని మెరుగైన విద్య

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తారకరామా కాలనీ యందు గత రెండు నెలలుగా అడ్మిషన్స్ క్యాంపెయిన్ జరుగుతున్నది దీనిలో భాగంగా బుధవారం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు తో ఒక మెగా ర్యాలీని గ్రామంలో నిర్వహించడం జరిగింది . దీనిలో మడక పాలెం తారకరామ కాలనీ, సిరంశెట్టి వారి పాలెం,లో భారీ ఎత్తున మెగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి విద్యార్థుల యొక్క ఇంటికి నేరుగా వెళ్లి వారితో మాట్లాడి ప్రభుత్వ పాఠశాల తారకరామా కాలనీ యందు ప్రవేశాల కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు ఇప్పటివరకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుంచి దాదాపు 15 మంది విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తారకరామా కాలనీ యందు జాయిన్ అవ్వడం జరిగినది విద్యార్థుల ఇంటివద్దె అడ్మిషన్లు తీసుకుంటూ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ/గ్రామ సర్పంచ్ సాలాపు సూరి అప్పారావు పాఠశాల హెచ్ఎం ఆళ్ల. సుధాకర్ మరియు ఉపాధ్యాయులు .తిరుమల కుమార్, శ్రీనివాస రాజు, శివరామకృష్ణ,.చంద్రశేఖర్,లలితకుమారి, సువర్ణ కుమారి, హేమలత,అనిల్ చక్రవర్తి, కృష్ణ, నాగమణి, గణేష్ స్కూల్ కమిటీ చైర్మన్ వరదా. కృష్ణ మరియు సభ్యులు
ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వేగి. శ్రీనివాసరావు నాంది ఫౌండేషన్ సిబ్బంది వెంకట లక్ష్మి మరియు హారిక గ్రామస్తులు, తమ సహాయ సహకారాల్ని అందిస్తూ స్వయంగా ఇంటింటికి ప్రచారం చేయడం జరుగుతుంది గ్రామస్తుల నుంచి విశేషమైన సహాయ సహకారాలు అందుతున్నాయి ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్నారు టు ప్రశంసిస్తున్నారు.



## సబ్బవరం లో అట్టహాసంగా వర్చువల్ మహానాడు కార్యక్రమం







సబ్బవరం మండలంలో జి ఎస్ కన్వెన్షన్ లో వర్చువల్ మహానాడు కార్యక్రమం
ఎ పి ఆయిల్ సీడ్స్ పెడరేషన్ ఛైర్మెన్, పెందుర్తి నియోజక వర్గ టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన వర్చువల్ కార్యక్రమం మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ మహానాడు కార్యక్రమాన్ని పెందుర్తి టి డి పి ఇంచార్జ్ గండి బాబ్జి ప్రారం భించారు.అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలలో మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో టిడిపి నేతలు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో మండలదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు, టి డి పి సీనియర్ నాయకులు భరణికాన సాయినాద రావు, ఎ పి శాప్ డైరెక్టర్ పి బి వి ఎస్ ఎన్ రాజు,పి ఏ సి ఎస్ ఛైర్మెన్ గండి దేముడు బాబు, డైరెక్టర్ పల్ల తాతారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె కృష్ణం రాజు, మాజీ ఆర్ ఈ సి ఎస్ ఛైర్మెన్ కొటాన అప్పారావు,టిడిపి నాయకులు దొడ్డి ప్రకాశరావు,కరణం రామునాయుడు,రొంగలి దేముడు,కర్రి బంగారు నాయుడు,పొట్ల కృష్ణ, పి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

28 గురువారం మే 2026

# రాసిపెట్టుకోండి.. 'పెద్ది'తో రామ్ చరణ్‌కు నేషనల్ అవార్డు ఖాయం : శివరాజ్ కుమార్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ (శివన్న) ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం సోమవారం బెంగళూరులో ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శివరాజ్ కుమార్ మాట్లాడుతూ, రామ్ చరణ్ నటనపై, సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పెద్ది' చిత్రంలో నటనకు గాను రామ్ చరణ్‌కు కచ్చితంగా జాతీయ అవార్డు వస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

రామ్ చరణ్ నటనకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే..

ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. "రామ్ చరణ్ ఎంతో కష్టపడి, నిజాయితీతో ఈ స్థాయికి చేరుకున్నారు. తల్లిదండ్రులు, పవన్ కల్యాణ్, మెగా అభిమానుల ఆశీస్సులు ఆయనకు ఎప్పుడూ ఉంటాయి. ఒక కార్యక్రమంలో పవన్ కల్యాణ్, రామ్ చరణ్ పక్కపక్కనే కూర్చున్నప్పుడు వారి మధ్య ఉన్న ఆప్యాయత నన్ను ఎంతగానో కదిలించింది. ఆ బంధం నాకు, నా తమ్ముడు పునీత్‌కు మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసింది. చరణ్ అంటే నాకు చాలా ఇష్టం. 'పెద్ది' పాత్ర కోసం ఆయన పడిన కష్టం, ఆయన నటనకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే" అని ప్రశంసించారు.

చిరంజీవి బర్త్ డేకి రక్తదానం చేశా: శివరాజ్ కుమార్

మెగా ఫ్యామిలీతో తనకున్న అనుబంధాన్ని కూడా శివన్న గుర్తుచేసుకున్నారు. "చిరంజీవి గారంటే మనందరికీ ఎంతో అభిమానం. ఆయన పుట్టినరోజున నిర్వహించిన రక్తదాన శిబిరంలో నేను కూడా పాల్గొని రక్తదానం చేశాను. చిరంజీవి కుటుంబాన్ని ప్రేక్షకులు ఎంతగానో ప్రేమిస్తారు. మంచి కళాకారులను భాషాభేదాలు లేకుండా ఆదరిస్తాం. 'పెద్ది'లో మంచి పాత్ర ఉందని చరణ్ చెప్పగానే వెంటనే ఒప్పుకున్నాను" అని తెలిపారు.

'పెద్ది' క్లైమాక్స్ థియేటర్లో సర్‌ప్రైజ్ చేస్తుంది: శివన్న

సినిమాలోని తన పాత్ర గురించి వివరిస్తూ.. ""పెద్ది' ప్రయాణంలో ఎన్నో పాత్రలు వస్తుంటాయి, అందులో నాది ఒకటి. ఇందులో నాది గౌర్ నాయుడు అనే ఒక కోచ్ తరహా పాత్ర. పెద్ది, గౌర్ నాయుడు మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయత, భావోద్వేగాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ముఖ్యంగా క్లైమాక్స్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఆ అనుభూతిని థియేటర్లలోనే పొందాలి. ఈ పాత్ర ప్రతి ఒక్కరి హృదయాల్లో నిలిచిపోతుంది" అని అన్నారు. దర్శకుడు బుచ్చిబాబు తన పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారని, నిర్మాత సతీష్, కెమెరామెన్ రత్నవేలు తనకు ఎంతో ప్రేమ చూపించారని తెలిపారు. ప్రస్తుతం తాను 'గుమ్మడి నర్సయ్య', 'జైలర్ 2' చిత్రాల్లో నటిస్తున్నానని, మంచి కథలు వస్తే తప్పకుండా మరిన్ని తెలుగు చిత్రాల్లో నటిస్తానని శివరాజ్ కుమార్ స్పష్టం చేశారు.

# అభిమానులు గర్వపడే సినిమా ఇది : 'మా ఇంటి బంగారం' ఈవెంట్‌లో సమంత



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ, నిర్మాతగానూ వ్యవహరిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ప్రముఖ దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ సినిమాను జూన్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చిత్ర బృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ, ఈ సినిమా అభిమానులు గర్వపడేలా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ.. ""మా ఇంటి బంగారం' ట్రైలర్ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా కోసం వచ్చిన అభిమానులందరికీ ధన్యవాదాలు. దర్శకురాలు నందినీ రెడ్డి, నిర్మాత రాజ్ నిడిమోరు ప్రతీ విషయంలో చాలా పర్ఫెక్ట్‌గా ఉంటారు. వారితో నాకు ఇప్పటివరకు ఎలాంటి భేదాభిప్రాయాలు రాలేదు. ఈ సినిమాలో యాక్షన్, డ్రామా, కామెడీతో పాటు అన్ని రకాల భావోద్వేగాలు ఉంటాయి. ఇది ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరిస్తుంది. జూన్ 19న అందరూ సినిమా చూసి ఆనందించండి" అని అన్నారు. దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ.. "సమంత నటిగా ఎంతో ఎదిగారు. ఒకప్పటి సమంతకు, ఇప్పటి సమంతకు చాలా తేడా ఉంది. ఆమె నటన ఇప్పుడు నెక్స్ట్ లెవెల్‌లో ఉంది. యాక్షన్, కామెడీ, ఎమోషన్.. ఇలా ప్రతీ సన్నివేశంలో అదరగొట్టేశారు. నేను కూడా ఒక అభిమానిలాగే మానిటర్ ముందు కూర్చుని ఆమె నటనను ఆస్వాదించాను. ఈ సినిమా కచ్చితంగా బ్లాస్ట్ అవుతుంది. అందరినీ ఆకట్టుకుంటుంది" అని తెలిపారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంతతో పాటు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. నిర్మాత రాజ్ నిడిమోరు మాట్లాడుతూ.. ""మా ఇంటి బంగారం' అనే పేరులో ప్రేమ, ఆప్యాయత కనిపిస్తాయి. కానీ దాని వెనుక ఒక డార్క్ సైడ్, పొసెసివ్‌నెస్ కూడా ఉంది. సమంత, నందినీ రెడ్డి మధ్య ఉన్న బాండింగ్ వల్లే ఈ ప్రాజెక్ట్ సాధ్యమైంది" అని వివరించారు. మరో నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ, నటిగా, నిర్మాతగా సమంత వందకు వంద మార్కులు సంపాదించుకున్నారని ప్రశంసించారు.

ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన శ్రీముఖి మాట్లాడుతూ.. "సమంత హీరోయిన్ అనగానే కథ వినకుండానే ఓకే చెప్పాను. ఆమె నిజంగానే బంగారం. ఈ చిత్రంలో ఆమె నవ్విస్తారు, ఏడిపిస్తారు, ఫైట్స్ కూడా చేస్తారు" అని అన్నారు. నటుడు శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ.. "జూన్ 19న థియేటర్లలో ప్రేక్షకులు గన్ పవర్, గాజుల పవర్ రెండూ చూస్తారు" అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, మంజూష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.

# భర్త ముందే సమంతకు ప్రపోజ్ చేసిన అభిమాని..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఓ అభిమాని హఠాత్తుగా వేదికపైకి వచ్చి భర్త ముందే సమంతకు ప్రపోజ్ చేయడం కలకలం రేపింది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిన్న జరిగిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి చిత్ర యూనిట్ హాజరైంది. వేదికపై సమంత భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరు మాట్లాడుతుండగా.. ఓ అభిమాని అకస్మాత్తుగా స్టేజ్‌పైకి దూసుకొచ్చాడు. నేరుగా సమంత వద్దకు వెళ్లి మోకాళ్లపై కూర్చొని, చేతిలోని పువ్వులతో ఆమెకు ప్రపోజ్ చేశాడు. ఈ అనూహ్య పరిణామానికి రాజ్ నిడిమోరు, యాంకర్ శ్రీముఖి, దర్శకురాలు నందిని రెడ్డి షాక్‌కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ అభిమానిని పక్కకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ అభిమాని ఒక్క సెల్ఫీ కావాలని కోరడంతో సమంత ఎంతో ఓపికగా స్పందించారు. అతడిని నిరాశపరచకుండా చిరునవ్వుతో సెల్ఫీకి ఫోజులిచ్చారు. అభిమాని పట్ల సమంత చూపిన తీరుకు నెటిజన్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# రామ్ చరణ్ 'పెద్ది' నుంచి లేటెస్ట్ అప్డేట్.. డబ్బింగ్ పూర్తి చేసిన జగ్గూభాయ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఒక ముఖ్యమైన అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో అప్పలసూరి అనే కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖ నటుడు జగపతి బాబు తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ తమ 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "మా జగపతి బాబు గారు అప్పలసూరిగా మారడం చూడండి. 'పెద్ది' కోసం ఆయన తన డబ్బింగ్ పూర్తి చేశారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తున్నాం" అంటూ పోస్ట్ చేసింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాపై మొదటి నుంచి భారీ ఆసక్తి ఉంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఈ అంచనాలను మరింతగా పెంచింది. క్రీడలు, భావోద్వేగాల కలబోతగా ఉన్న ఈ ట్రైలర్‌లో రామ్ చరణ్ ఒక బహుముఖ క్రీడాకారుడిగా కనిపించారు. క్రికెట్, రెజ్లింగ్ వంటి క్రీడల్లో రాణిస్తూ, పల్లెటూరిలో అందరి అభిమానం సంపాదించుకునే యువకుడిగా ఆయన పాత్ర ఆకట్టుకుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, శివ రాజ్‌కుమార్, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. జూన్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన హీరోపై కూడా 100 కోట్లు పెట్టేస్తున్నారు : తమ్మారెడ్డి భరద్వాజ



టాలీవుడ్ దర్శక నిర్మాతగా తమ్మారెడ్డి భరద్వాజకి మంచి పేరు ఉంది. ఆయన కెరియర్ మొదలై 50 ఏళ్లు అవుతోంది. అయితే 15 ఏళ్లుగా నిర్మాతగా ఆయన నుంచి సినిమా రాలేదు. అలాంటి ఆయన నుంచి 'వదలా' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. జగపతిబాబు - లయ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, ఆకెళ్ల వి.కృష్ణ దర్శకత్వం వహించాడు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ తో తమ్మారెడ్డి భరద్వాజ బిజీగా ఉన్నారు. "ఒకప్పటికంటే ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. కాకపోతే అప్పటికంటే ఇప్పుడు కాస్త కాంప్లికేట్ అయింది. క్వాలిటీ పరంగా చూసుకున్నప్పటికీ, ఆ రోజులలో వచ్చిన సినిమాలు ఏ మాత్రం తగ్గకపోవడం కనిపిస్తుంది. అప్పటికి ఆ సినిమాలు .. ఇప్పటికి ఈ సినిమాలు అనుకోవాలంతే. ఒకప్పుడు హీరోలు ఎక్కువ సినిమాలు చేసేవారు. ప్రేక్షకులు థియేటర్స్ కి ఎక్కువగా వచ్చేవారు. అయితే ఇప్పటి హీరోలు సినిమాల సంఖ్య తగ్గించుకోవడానికి, ఆడియన్స్ థియేటర్స్ వరకూ రాలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి" అని అన్నారు. "ఎప్పుడూ కూడా 95 శాతం సినిమాలకి డబ్బులు పోతాయి. 5 శాతం మాత్రమే సినిమాలకు డబ్బులు వస్తాయి. అందువలన నిర్మాతలు భయపడుతూనే సినిమాలు తీస్తూ ఉంటారు. సినిమా ఏదైనా ప్రొడ్యూసర్ .. డిస్ట్రిబ్యూటర్ .. ఎగ్జిబిటర్ అందరూ ఫేస్ చేయవలసిందే. పారితోషికం విషయానికి వస్తే, నిర్మాతలు ఇస్తున్నప్పుడు హీరోలు తీసుకుంటారు. ఫ్లాప్ ఇచ్చిన హీరోకి పారితోషికం పెంచి తీసుకునే నిర్మాతలు ఉన్నారు ఇప్పుడు. తీసుకోవడాన్ని హీరోలు తగ్గించాలని అనడం కంటే, ఇవ్వడాన్ని నిర్మాతలు తగ్గిస్తే సరిపోతుంది" అని చెప్పారు.

# కేరళ ట్రెడిషనల్ లుక్ లో దర్శనమిచ్చిన మీనాక్షి!



మీనాక్షి చౌదరి.. కుర్రకారు క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ చిన్నది.. ఈ మధ్యకాలంలో ఒకవైపు వరుస అవకాశాలు అందుకుంటూనే.. మరొకవైపు సోషల్ మీడియా వేదికగా అభిమానులను అలరిస్తోంది. 1996 మార్చి 5న పంచ్ కులా హర్యానాలో జన్మించిన ఈమె.. పంజాబ్ లోని నేషనల్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో డెంటల్ సర్జరీ కోర్సు పూర్తి చేసింది. ఇక తర్వాత నటనరంగం వైపు ఆసక్తితో మొదట మోడల్ గా మారింది. అలా మయన్మార్ - యాంగోన్ లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 అందాల పోటీలలో పాల్గొని మొదటి రన్నరప్ గా నిలిచిన ఈమె..ఆ తర్వాత ఫెమినా మిస్ ఇండియా 2018లో మిస్ గ్రాండ్ కిరీటాన్ని దక్కించుకొని.. అదే ఏడాది మిస్ ఇండియా పేజెంట్ టైటిల్ ని కూడా దక్కించుకుంది.మోడల్ గా తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటున్న సమయంలోనే.. 2019 లో హిందీ సినిమా అప్ స్టార్ట్ లు అనే చిత్రంలో హీరో స్నేహితురాలి పాత్ర ద్వారా వెండితెరకు పరిచయమైన ఈమె.. 2021లో అక్కినేని హీరో సుశాంత్ ప్రధాన పాత్రలో ఎస్ దర్శన్ దర్శకత్వం వహించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరిని ఆకట్టుకున్న ఈమెకు మాత్రం గుర్తింపు వచ్చింది హిట్ : ది సెకండ్ కేస్ మూవీ అనే చెప్పాలి. ఇక ఈ సినిమాలో అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె 2024 లో గుంటూరు కారం సినిమాతో సంక్రాంతి బరిలో నిలిచి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.అదే ఏడాది లక్కీ భాస్కర్ సినిమాలో నటించి మరో విజయాన్ని అందుకున్న ఈమె.. ఆ తర్వాత వరుసగా మట్కా, మెకానిక్ రాఖీ , సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలు చేసి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ ఏడాది అనగనగా ఒక రాజు సినిమాతో మరో సంక్రాంతి బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకొని సంక్రాంతి హీరోయిన్గా పేరు దక్కించుకుంది ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో నాగచైతన్యతో వృషకర్మ సినిమాలో నటిస్తున్న మీనాక్షి.. అలాగే మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట మల్లిడి కాంబినేషన్లో వస్తున్న విశ్వంభర సినిమాలో నటిస్తోంది. అలాగే కార్తీ 30 మూవీ తో పాటు ఫోర్స్ 3 అనే హిందీ చిత్రంలో కూడా నటిస్తోంది. ఇలా ఒకవైపు వరుస సినిమాలలో నటిస్తూ బిజీగా ఉన్న ఈమె మరొకవైపు ఇన్స్టాగ్రామ్ వేదికగా అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్రమంలోనే తాజాగా క్లాసిక్ కేరళ కసవు చీర ధరించి ట్రెడిషనల్ లుక్ లో మరింత అందంగా ఆకట్టుకుంది. లేత తెలుపు/ క్రీమ్ కలర్ కాటన్ బేస్ కి మెరిసే గోల్డెన్ జరీ అంచు జతచేసిన చీరను కట్టుకొని చాలా సాంప్రదాయంగా కనిపించింది . ఆకుపచ్చ రంగు కలిగిన ఆఫ్ బ్లౌజును ధరించిన ఈమె.. ఈ ట్రెడిషనల్ లుక్ లో అభిమానులను మరింత గా ఆకట్టుకుంది. మొత్తానికి అయితే కేరళ ట్రెడిషనల్ లుక్ లో మీనాక్షి ఒదిగిపోయింది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పైగా మీనాక్షి ఈ ఫోటోలకు క్యాప్షన్ గా "ట్రెండ్ కి తగ్గట్టు వెళ్తున్నాను" అంటూ కామెంట్లు చేసింది.

# 'యల్లమ్మ'కు అందుకే ఓకే చెప్పా.. దేవి శ్రీ ప్రసాద్



ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నటుడిగా అరంగేట్రం చేయనున్న సంగతి తెలిసిందే. వేణు యెల్దండి దర్శకత్వంలో 'యల్లమ్మ' అనే చిత్రంలో ఆయన హీరోగా నటిస్తున్నారు. అయితే, ఒక అగ్ర సంగీత దర్శకుడిగా ఉండి నటన వైపు ఎందుకు అడుగులు వేశారనే దానిపై డీఎస్పీ స్వయంగా స్పందించారు. తను ఈ సినిమా చేయడానికి అంగీకరించడం వెనుక ఉన్న అసలు కారణాన్ని మంగళవారం వెల్లడించారు.ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. తన తండ్రి స్వగ్రామమైన వెదురుపాకలో తాను పర్యటించిన దృశ్యాలను అందులో చూపించారు. "చిన్నప్పటి నుంచి జానపద కళల పట్ల నాలో ఆసక్తిని నింపిన అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి ఇదే. మా ఊరిలో జరిగే 'అమ్మోరు జాతర' వేడుకలు నాపై తీవ్ర ప్రభావం చూపాయి. 'యల్లమ్మ'కు నేను ఎందుకు ఓకే చెప్పానో ఇదే కారణం" అని డీఎస్పీ పోస్ట్‌లో పేర్కొన్నారు.చిన్నప్పుడు తన తండ్రి తమను చెన్నై నుంచి తరచూ ఈ గ్రామానికి తీసుకొచ్చేవారని, ఇక్కడి ప్రకృతి స్వచ్ఛతను ఆస్వాదించేలా చేశారని డీఎస్పీ గుర్తుచేసుకున్నారు. "మా మూలాలతో, మా వాళ్లతో సంబంధం కొనసాగేందుకు మేం ఇక్కడ అందమైన ఇల్లు కట్టుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం వంటి గొప్ప విషయాలను ఈ ఊరే నాకు నేర్పింది. అదే నాకు స్ఫూర్తినిచ్చింది" అని వీడియోలో వివరించారు. ఈ అనుబంధం కారణంగానే 'యల్లమ్మ' కథకు వెంటనే కనెక్ట్ అయినట్లు తెలిపారు.దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణు యెల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా కోసం దర్శకుడు వేణు, డీఎస్పీ మధ్య తొలి సమావేశం ఏకంగా 8 గంటల పాటు సాగడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ చిత్రంలో డీఎస్పీ 'పర్శి' అనే పాత్రలో కనిపించనుండగా, సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు.